ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 10-08-2025 పేజీలు : 6


# ఈ బంధం నిర్వచించలేనిది

**సీతక్కతో నా అనుబంధం ప్రతి రాఖీ పండుగ రోజు మరింతగా వికసిస్తుంది**

**ఎక్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావోద్వేగం**



**వరంగల్, ఆగస్టు 9 :** రాఖీ పౌర్ణమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ, మాజీ మంత్రి గీతారెడ్డి రాఖీలు కట్టారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికి వెళ్లి ఆయన నుదుటన తిలకం దిద్ది రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలు, బ్రహ్మకుమారీ సంస్థలకు చెందిన మహిళలు రాఖీ కట్టేందుకు తరలిరావడంతో సీఎం నివాసం సందడిగా మారింది. మంత్రి సీతక్క సీఎం మనుమడికి కూడా రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సీతక్కకు రేవంత్ నూతన వస్త్రాలు బహూకరించారు. అనంతరం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. "అక్షరాలతో రచించలేనిది.. మాటలతో నిర్వచించలేనిది.. సీతక్కతో నా అనుబంధం! ప్రతి రాఖీ పౌర్ణమి రోజు ఆ బంధం మరింతగా వికసిస్తూనే ఉంటుంది" అని రేవంత్ పోస్టు పెట్టారు.



# ఊపందుకున్న సాగు

**- జిల్లాలో వానాకాలం సాగు జోరందుకుంది - ఊపందుకున్న సాగు**

వరంగల్, ఆగస్టు 9: జిల్లాలో వానాకాలం సాగు జోరందుకుంది. ముందస్తు వర్షాలు కురిసి ఊరించడం, తర్వాత ముఖం చాటేయడంతో రైతులు నిరుత్సాహానికి గురయ్యారు. అనంతరం కొన్ని రోజులుగా మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. భూగర్భ జలాలు కొద్దికొద్దిగా పెరగడం, చిన్న నీటి వనరుల్లోకి నీరు రావడం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి కాకతీయ కాలువ, వరద కాలువలకు నీరు విడుదల చేయడం వెరసి జిల్లాలో పంటల సాగు ఉత్సాహంగా కొనసాగుతోంది. ప్రస్తుత సీజన్‌లో కురిసిన ముందస్తు వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో విత్తనాలు వేసినప్పటికీ రైతులు నష్టాలకు గురయ్యారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అన్నదాతలు వరి నాట్ల ప్రక్రియ దాదాపు పూర్తి చేశారు. లోటు వర్షాల నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రైతులు వరి నాట్లను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్‌లో వివిధ పంటల సాగు లక్ష్యం ఇప్పటికే 75శాతం దాటింది. జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా వరి సాగు చేపడుతున్నారు. ప్రస్తుత సీజన్‌లో వరుణుడి కరుణ కొంతనైనా లభించడంతో సాగు పనులు ముమ్మరం చేశారు. జిల్లాలో వానాకాలం 4,15,169 ఎకరాల్లో పంటలు పండించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- సహజ వనరులను కొల్లగొడితే ఊరుకునేది లేదు
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరి మార్చు కోవాలన్న ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ




**వెంకటాపురం,ఆగస్టు 09 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం శరవేగంగా అంతరించి పోతున్న మూల వాసుల పట్ల ఐక్యరాజ్య సమితి ఆందోళన చెందిదని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తెలిపారు. శనివారం ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో బోడెబోయిన జయరాం అధ్యక్షతన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

మిగతా 2లో...

# ఆత్మీయ అనుబంధాల వేడుక రక్షాబంధన్

**పరకాల ఎమ్మెల్యే రేవూరి**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 09, (ప్రజా జ్యోతి):** ఆత్మీయ అనుబంధాల వేడుక రక్షాబంధన్ అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.

5లో...

